# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 190 పేజీలు - 9 మంగళవారం 03 జూన్ 2025

## ఉద్యమ వీరులకు కోటి పురస్కారం

**- పాశం యాదగగిరి తదితరులకు అందచేత**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్2:** తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తొమ్మిది మందికి రూ.కోటి నగదును సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు. ఉద్యమ సమయంలో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు, కళాకారులు సాహితీవేత్తలకు నగదు పురస్కారం అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సమయంలో సీఎం ప్రకటించారు. ఎక్కా యాదగిరిరావు, అందెశ్రీ, సుద్దాల అశోక్‌తేజ, జయరాజు, పాశం యాదగిరికి నగదు పురస్కారాన్ని అందించారు. దివంగత గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి తరఫున వారి కుటు-ంబసభ్యులు అందుకున్నారు. విదేశీ పర్యటనలో ఉన్న గోరటి వెంకన్న తరఫున ఆయన కుమార్తె పురస్కారాన్ని స్వీకరించారు.

## 2047 నాటికి 3 ట్రిలియన్

# ఎకానమీ లక్ష్యం





- తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు
- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న వ్యవస్థలు
- ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం
- రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు.
- దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం
- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం
- హామీ ఇచ్చిన మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ
- భూమాతతో ధరణి బాధలను దూరం చేశాం
- సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ
- వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- తెలంగాణ అవతరణ దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్2:**తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే వివరాలు 2లో

## తెలంగాణ అవతరణ దినోత్సవం

**శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని, అమిత్ షా, చంద్రబాబు**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 02:**రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది. ఈ రాష్ట్రం శక్తిమంతమైన పర్యావరణ వ్యవస్థ కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా వివరాలు 2లో

## 5న కాళేశ్వరం విచారణకు

# హాజరు కాలేను

**- 11న వస్తానని సమాచారమిచ్చిన కెసిఆర్**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్2:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్‌ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. అయితే, మరో వైపు, ఇవాళ తెలంగాణ భవన్‌లో వివరాలు 2లో

## అభివృద్ధిలో కెసిఆర్.. అబద్ధాలో రేవంత్ అగ్రగామి

- మహిళలకు 21 వేలకోట్ల వడ్డీలేని రుణాలు ఎక్కడ ఇచ్చారు
- రుజువు చేస్తే..ఎమ్మెల్యే పదవికి రాజనీమా చేస్తా
- ఒంటరిగానే బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
- తెలంగణ భవన్ అవతరణోత్సవాల్లో హరీష్ రావు సవాల్




**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్2:** అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి, భారాసఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు రూ.21కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు- సీఎం చెప్పారని.. దాన్ని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హరీశ్‌రావు వివరాలు 2లో



## పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా..?

**- హరీష్ రావుకు పిసిసి చీఫ్ సవాల్**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్2:** బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై చర్చకు రావాలని మాజీ మంత్రి హరీష్ రావును టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. సోమవారం గాంధీభవన్‌లో వివరాలు 2లో

## హరీష్ రావును కలవాల్సిన అవసరం ఏముంది

- అవినీతి కేసులపై విచారణలు ఏమయ్యాయి
- కాంగ్రెస్ తీరు వల్లనే ఎందరో విద్యార్థుల బలిదానం
- ఎంపి ఈటెల రాజేందర్ విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్2:** బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావును, తాను ఎందుకు కలుస్తామని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఆయనను కలవాల్సిన అవసరం తనకు లేదన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు ఈటెల నివాళులర్పించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ ఎక్కడికి పోయిందని, ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. ఏపి అద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే.. వివరాలు 2లో



## బీసీ కులగణన దేశానికి ఆదర్శం

## ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం

- భూభారతి ద్వారా ప్రజల దగ్గరకే అధికారుల రాక
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/జనగామ,జూన్2:** ధరణి పోర్టల్‌కి భూభారతి పోర్టల్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నామన్నారు. సోమవారం పాలకుర్తిలో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. . జూన్ 3 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి ద్వారా అధికారులు ప్రజల దగ్గరకే వస్తారని చెప్పారు. జూన్ 3 నుంచి 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే మీ గ్రామానికే వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటి భూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వివరాలు 2లో

## ఇక్కడి అనుభవాలు గుర్తుండిపోతాయి!

- మిస్ వరల్డ్ విజేతలకు రాజ్‌భవన్‌లో తేనీటి విందు
- హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్2:** హైదరాబాద్‌లో నిర్వహించిన మిస్ వరల్డ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ రాజ్‌భవన్‌లో తేనీటి విందు ఇచ్చారు. థాయిలాండ్‌కు చెందిన మిస్ వరల్డ్-72 విజేత ఓపల్ సుచాతా చుయాంగ్‌శ్రీ, మొదటి రన్నరప్ హస్సెట్ దేరేజే(ఇథియోపియా), రెండో రన్నరప్ మజ క్లాజ్దా(పోలాండ్), మూడో రన్నరప్ ఆరెల్లజో అచ్చిమ్(మార్టినిక్) పాల్గొన్నారు. వీరిని గవర్నర్, సీఎంలు సన్మానించారు. గవర్నర్ మాట్లాడుతూ పోటీల సందర్భంగా ఇక్కడ జరిగిన అనుభవాలు గుర్తుండిపోతాయని అందగత్తెలను ఉద్దేశించి అన్నారు. కాగా, అంతకుముందు రాజ్‌భవన్‌లో ఆకులతో గిరిజనులు రూపొందించిన స్వాగత వేదిక వద్ద మిస్ వరల్డ్ విజేతలు ఫొటోలు దిగారు. రాజ్‌భవన్ తేనేటి విందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీఎస్ రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రసిద్ధి చెందింది. గత దశాబ్ద కాలంలో రాష్ట్ర అభివృద్ధికి ఏన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. గొప్ప సంస్కృతి, కష్టపడి పనిచేసే ప్రజలతో తెలంగాణ ప్రకాశిస్తోందని షా అన్నారు. తెలుగు రాష్ట్రాలు వేరైనా.. తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న తెలంగాణ

## 5న కాళేశ్వరం విచారణకు హాజరు కాలేను

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా వాయిదా వేశారు. ఈ నెల 9వ తేదీన కమిషన్ ముందు హాజరు కానున్నారు.. అలాగే, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ ముందు విచారణకు వెళ్లనున్నారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. కాగా, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సీఎంగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులను ఇప్పటికే అందజేసింది. ఈనెల 5వ తేదీన విచారణకు రావాలని కాళేశ్వరం కమిషన్ ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఈ విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ ఛైర్మన్‌ను కేసీఆర్ కోరినట్లు– సమాచారం. కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకావడంపై ఆయన సుదీర్ఘ ఆలోచనలు చేస్తున్నట్లు– తెలుస్తోంది. హరీష్‌రావు హాజరు తర్వాత పరిణామాలను బేరీజు వేసుకుని ఈనెల 11న విచారణకు వెళ్లాలా, వద్దా? అనే విషయంపై కేసీఆర్ నిర్ణయం తీసుకోనున్నారు.

## ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో అన్ని మండలాల్లో –ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయార్లతో సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లు ప్రభుత్వం విడుదల చేస్తోందన్నారు. ఇళ్లు రాలేదని ఎవరు ఆందోళన, నిరుత్సాహపడవద్దని.. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ స్కీమ్ నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. నిరుపేదైన ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఎవరూ ఊహించని విధంగా అప్లికేషన్లు వచ్చాయన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో అక్రమాలు జరగొద్దని.. ఒక్క అనర్హుడికి కూడా లబ్ధి జరగొద్దనే ఉద్దేశంతోనే స్కీమ్ ఇంప్లిమెంట్‌కు కొంత ఆలస్యం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ సంఘాలతో రెండు మూడు పర్యాయాలు ఇంతకుముందే చర్చించామని తెలిపారు. జూన్ 5న జరగబోయే కేబినెట్ భేటీలో ఉద్యోగుల సమస్యలపైన చర్చిస్తామని తెలిపారు. ఉద్యోగులను మా ప్రభుత్వం గౌరవిస్తుందని.. అదే విధంగా ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

## సస్పెండ్ చేస్తే.. అందరి జాతకాలు బయటపెడ్తా..

### - బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి ఎమ్మెల్యే రాజాసింగ్ వార్నింగ్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్2:** తనను సస్పెండ్ చేస్తే అందరి జాతకాలు బయటపెడతానని బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాష్ట్ర నాయకత్వానికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం సంచలనంగా మారింది. ఈ మేరకు సోమవారం రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు. తనకు పార్టీ నోటీసులు ఇవ్వాలని యోచిస్తున్నట్టు ప్రచారం సాగుతున్నదని.. నోటీసులు కాదు.. కావాలంటే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని రాజాసింగ్ డిమాండ్ చేశారు. ఎవరి వల్ల పార్టీకి నష్టం జరిగిందనేది ప్రజల ముందుంచి తాను బయటకు వెళ్తానని.. సొంత పార్టీ నేతలను ఆయన హెచ్చరించారు. బీజేపీలో రాష్ట్ర నాయకత్వం వర్సెస్ రాజాసింగ్ వివాదం మరింత ముదురుతున్న వేళ.. ఆయన తాజా ప్రకటన కాషాయపార్టీలో మరోసారి కలకలం రేపింది.



## 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రైజింగ్–2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా.. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు– చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. ధరణి కొందరికి చుట్టమైతే.. భూభారతి ప్రజలకు రక్షణ చట్టమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు– మహిళా శక్తి క్యాంటీ–న్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. పహల్గామ్ దాడుల ఘటనలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందించిన అలీన విధాన స్ఫూర్తితో ప్రపంచం ఎదుర్కొంటు–న్న అనేక సమస్యలపై సమ్మిట్‌లో చర్చించాం. భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్‌ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాం. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీ–లకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీ–ల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. 2047 నాటికి భారతదేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, నగరపోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో కెసిఆర్.. అబద్ధాలో రేవంత్ అగ్రగామి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు– బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ చైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెరువు తవ్వారా అని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా ఎగ్గొట్టారు.. రుణమాఫీ కొంతే చేశారని విమర్శించారు. భాజపాలో భారాస కలుస్తుందని కొందరు మాట్లాడుతున్నారు. భారాస ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు.. ఒంటరిగానే అధికారంలోకి వస్తుంది. కేసీఆర్ మొన్ననే కుండబద్దలు కొట్టి చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారాసకు 100 సీట్లు ఖాయం. గోదావరి–బనకచర్లపై భాజపా నేతలు ఎందుకు మాట్లాడట్లేదు? అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి గోదావరి–బనకచర్లను అడ్డుకుంటాం. అతి చేస్తున్న అధికారుల పేర్లు రెడ్‌బుక్‌లో రాసుకుని గుణపాఠం చెప్తాం. అందాల పోటీలు నిర్వహించడం చేతగాక రాష్ట్రం పరువు తీశారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణలపై సీసీ ఫుటేజీ బయటపెట్టాలని హరీశ్‌రావు అన్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా..?

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడిన ఆయన, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని హరీష్ రావును ఉద్దేశించి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించలేదు అనే మాట నిజమా అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు విలువ తగ్గించిన విధానాన్ని కంచె చేను మేసినట్లుగా ఉందని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. అలాగే, హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల భేటీ– అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేస్తూ, ఈ సమావేశంపై మా వద్ద స్పష్టమైన సమాచారం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉందన్న అభియోగాలపై స్పష్టత కోరుతూ, ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలకు ముందు హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గౌడ్ ఘాటు విమర్శలు చేశారు. రూ. 1.20 లక్షల కోట్లను ఖర్చు పెట్టిన కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరానికి అయినా నీరు వచ్చిందా? అని ప్రశ్నిస్తూ, కాళేశ్వరం కూళేశ్వరం అయిందని అంటూ ఎద్దేవా చేశారు. హరీష్ రావు రాజకీయ భవిష్యత్తుపై సెటైర్లు వేస్తూ – 'నాలుగు ముక్కలాటలో ఏ పార్టీ తరఫున పోటీ– చేస్తావ్ హరీశ్ రావూ అని ఎద్దేవా చేశారు. బీఆర్ ఎస్, బీజేపీల మధ్య నడుస్తున్న రాజకీయ నాటకాలను ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

## ఈటెల బిజెపిలో ఉన్నట్లు పార్టీ నాయకులే గుర్తించరు

- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్2:** మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్‌పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈటల రాజేందర్ ఇంటి లోపల ఈటల రాజేందర్ రెడ్డి అని.. గేటు– బయటకు రాగానే ఓబీసీ నాయకుడు అని ఆయన వ్యంగ్యంగా అన్నారు. సోమవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ వదిలి పెట్టానని ఈటల రాజేందర్ చెబుతున్నారని గుర్తు చేశారు. కానీ ఆయన 24 గంటలు బీఆర్ఎస్ గురించే మాట్లాడుతున్నారని చెప్పారు. ఈటల రాజేందర్ బీజేపీలో ఉన్న విషయం ఆ పార్టీ నాయకులే గుర్తించడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కన్ఫ్యూజ్ పొలిటీ–షన్ ఈటల రాజేందర్ అని ఆయన అభివర్ణించారు. లెఫ్ట్ వింగ్‌లో ఉన్న ఈటల రాజేందర్.. పార్టీ అధ్యక్ష పదవి కోసం రైట్ వింగ్‌లోకి వెళ్లారని గుర్తు చేశారు. ఏ పదవి రాకపోవడంతో.. తమ పార్టీ నేతలపై ఈటల రాజేందర్ ఫ్రస్టేషన్‌తో మాట్లాడుతున్నారన్నారు. తమ పార్టీ నేతలను విమర్శించవద్దని ఈ సందర్భంగా ఈటలకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎన్ఎస్‌యూఐ నుంచి పీసీసీ అధ్యక్షుడి అయ్యారన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది.. బీఆర్ఎస్ పార్టీ అని మాజీ మంత్రి హరీశ్ రావు అంటున్నారని.. కానీ తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. నాడు సోనియాగాంధీ ఈ రాష్ట్రం ఇవ్వబట్టే నేడు ఆవిర్భావ సభలు జరుగుతున్నాయని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. ఇంగ్లాడ్ మిస్ మ్యాగీని సీఎం రేవంత్ రెడ్డి సన్నిహిత ఎంపీ, కార్పొరేషన్ చైర్మన్లు ఇబ్బంది పెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు అంటు–న్నారని చెప్పారు. మీ వద్ద వీడియో ఫుటేజ్ ఉంటే బయట పెట్టండంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వాన్ని బద్నం చేయడానికి మిస్ ఇంగ్లాండ్ మ్యాగీతో బీఆర్ఎస్ పార్టీ నేతలు అలా మాట్లాడించారేమో అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఆమె కుటు–ంబ సభ్యులకు అనారోగ్యం కారణంగా ఆమె ఇంగ్లాడ్ వెళ్ల వలసి వచ్చిందని చెబుతున్నారన్నారు. దేశంలోనే కేసీఆర్ త్యాగాలు చేసిన నేతగా హరీశ్ రావు అభివర్ణిస్తున్నారని చెప్పారు. దళితుణ్ణి ముఖ్యమంత్రి చేస్తా అని అధికారాన్ని పదేళ్లు అనుభవించారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఆయన మండిపడ్డారు. అధికారుల లిస్ట్.. రెడ్ బుక్‌లో నమోదు చేస్తానని హరీష్ రావు అంటు–న్నాడన్నారు. అధికారాన్ని ఎట్లా దుర్వినియోగం చేయాలనే విషయంలో హరీష్ రావు రోల్ మోడల్ అని విమర్శించారు. సచివాలయానికి బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టినందుకే కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శలను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి.. ఎక్కడ నుంచి అయినా సమీక్ష చేస్తారని స్పష్టం చేశారు. అవసరమైతే ములుగు అడవుల్లోనైన ఆయన సమీక్ష చేస్తారన్నారు. మళ్ళీ బిడ్డ తెలంగాణ అధికారంలోకి వస్తుందని చెబుతున్నాడు. కానీ గత పదేండ్లలో బిడ్డ తెలంగాణ గజగజ వణికి పోతుందన్నారు. అమెరికాలో నల్ల ధనాన్ని ఖర్చు పెడితే మీ నాయన అధికారంలోకి రాడంటూ కేటీ–ఆర్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చురకలంటించారు.

## హరీష్ రావును కలవాల్సిన అవసరం ఏముంది

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ వెలవెలబోతుందని ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్న అంటారని, గల్లీకి వచ్చి విమర్శిస్తారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆశలను బిఆర్ఎస్, కాంగ్రెస్ కల్లలు చేసిందని దుయ్యబట్టారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గట్టె–క్కించడం తథ్యం అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ అణచివేసిందని.. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని భాజపా ఎంపీ ఈటల అన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన విద్యార్థులకు నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అన్ని పార్టీలూ ఏకమై సంఘటితంగా పోరాటం చేశాయి. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు భాజపా అన్ని విధాలుగా సహకరించింది. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో నిరంకుశ పాలన చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా అమరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. భారాస పేరు చెప్పి కాంగ్రెస్ తప్పించుకుంది. తెలంగాణ కంటే ఏపీ జీడీపీ, ఆదాయం తక్కువ. ఏపీ అద్భుతంగా అభివృద్ధి చెందు తుంటే తెలంగాణ వెలవెలబోతోంది. సీఎం దిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్న అంటారు.. గల్లీకి వచ్చి విమ ర్శిస్తారు. ప్రజల ఆశలను భారాస, కాంగ్రెస్ కల్లలు చేశాయి. ఇక్కడ భాజపా అధికారం లోకి రావడం ఖాయం.. అన్నారు. భారాస నేత హరీశ్‌రావు, నేను ఎందుకు కలుస్తాం? ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? భారాస హయాంలోని ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ఈటల ప్రశ్నించారు.

## బీసీ కులగణన దేశానికి ఆదర్శం

- అవతరణోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్



**తొలి అక్షరం/సిద్ధిపేట,జూన్2:** బీసీ కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. జూన్2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సిద్ధిపేటలోని క్రికెట్ స్టేడియంలో జాతీయ జెండాను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆవిష్కరించారు. సిద్దిపేట పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీ–శ్వరులను చేయడానికి చాలా కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రైతులకు పెట్టుబడి సాయం పెంచామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ– ఏర్పాటు– చేస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మున్సిపాలిటీ– అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్‌పై నిఘా ఏర్పాటు– చేసి, నిర్మూలించామని చెప్పారు. ప్రజాపాలనే పరమావధిగా, జిల్లాను మరింతగా అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుంటు–న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ

● తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు



**తొలి అక్షరం/నరసింహుల పేట జూన్ 2:** ఆత్మగౌరవ ఉద్యమమే ఊపిరిగా.. అరవై ఏళ్ల ఆశ నెరవేరిన రోజు..నాలుగున్నర కోట్ల ప్రజల స్వప్నం సాకారం అయిన రోజు...నర్సింహులపేట మండల కేంద్రంలో జండా ఎగురావేసిన మండల పార్టీ అధ్యక్షులుమైదం దెవెందర్ నాయకులు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండ బిక్షం రెడ్డి గారు యల్లు మధుసూదన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి కుంభం సువీర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ జాటోత్ దెవెందర్ మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షులు గుగులోత్ రవి నాయక్ కొండబాత్తిని జగదీశ్ బండి రమేష్ నర్సయ్య బొల్లం రమేష్ బాలు నాయక్ లింగ్య నాయక్ మూడవత్ వెంకన్న మందుల యాకన్నా వీరస్వామి రవీందర్ రెడ్డి పటేల్ రామన్న శ్రీశైలం సోమన్న వీరు నాయక్ లక్ పతి సోషల్ మీడియా మారపంగు వీరన్న తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు






**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామపంచాయతీ ఆవరణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. జాతీయ జెండాను ఆవిష్కరించిన చిన్న కొర్పోల్ కారోబార్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. నెక్కొండ మండల తొలిఅక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్, అదేవిధంగా చిన్న కొర్పోల్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కర్ర వెంకటరెడ్డి,గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఆత్మకూరు శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ కొయ్యడ సంతోష్,మాజీ వార్డు మెంబర్ బొడ్డుపల్లి యాకయ్య,కొయ్యడ రాజు, చింతల వేణుగోపాల్, అన్నబోయిన శేఖర్, కారోబార్ పిట్టల రాజ్ కుమార్, అన్నబోయిన రాజు, కొండపల్లి వెంకటరెడ్డి, తొగరు రాజు, గ్రై సంపత్ కుమార్, చిరుబోయిన యాకాంబ్రం, తొగరు కుమారస్వామి, భానోత్ జగదీష్, చిరబోయిన నాగార్జున్, ఎలుక సారయ్య వీ ఆర్ ఏ , మోహన్, అంగన్వాడీలు జంపాల కృష్ణవేణి, అరుణ ,ఆశ కవిత, చెరువు ముందు తండా మాజీ ఉపసర్పంచ్ భూక్య హరిలాల్ లు పాల్గొన్నారు.

## సింగారం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాద వశాత్తు పూరి గుడిసె దగ్ధం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సింగారం గ్రామంలో విధ్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ప్రమాద వశాత్తు నిరుపేద కూలి మందుల వెంకటయ్యకు చెందిన పూరి గుడిసె పూర్తిగా దగ్ధం అయ్యింది. సోమవారం మద్యాహ్నం సుమారు 2 గంటల 30 నిమిషాల ప్రాంతంలో మందుల వెంకటయ్య పూరి గుడిసె నుండి మంటలు వస్తుండటంతో గమనించిన ఇరుగుపొరుగు వారు వెంకటయ్యకు సమాచారం ఇచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. కూలీ పనికి వెళ్లిన వెంకటయ్య వచ్చి చూసే సరికి గ్రామస్తులు మంటలు ఆర్పివేసే ప్రయత్నం చేసిన మంటలు పెద్దయెత్తున ఎగిసిపడి గుడిసె పూర్తిగా దగ్ధం అయ్యింది. కళ్ళముందే తను తలదాచుకునే నివాస గుడిసె భూడిద అవుతుంటే వెంకటయ్య కుటుంభం కట్టు బట్టలతో మిగిలి రోదిస్తూ చేష్టలుడిగి నిల్చుండి పోయారు. భాధితుడు వెంకటయ్య మాట్లాడుతూ అందులో తాను కూలీ నాలి చేసుకుని దాచుకున్న రూ,, 38,000 తో పాటు రూ,,60,000 విలువగల షైన్ బండి, వంట సామాగ్రి,బియ్యం సుమారు 3 క్వింటాళ్లు,బట్టలు, సర్టిఫికెట్స్ పూర్తిగా కాలి బూడిద అయ్యాయని సుమారు రెండున్నర లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని వాపోయారు. ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ, మందుల కృష్ణ మాదిగ, విజయ్ మాదిగ, మహి పాల్ మాదిగలు మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబానికి చెందిన వెంకటయ్య కుటుంబాన్ని ప్రభుత్వం పెద్ద మనసుతో మానవతా దృక్పథంతో అన్ని రకాలుగా చేయుత నివ్వాలని కోరడం జరిగింది.

## కళ్యాణ లక్ష్మీ, శాదీముభారక్,సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 02:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్లో సోమవారం రోజున 264 కల్యాణ లక్ష్మీ ,శాదీముభారక్ చెక్కులు (2కోట్ల 64 లక్షల 30వేల రూపాయలు), 52 సియంఆరెఫ్ చెక్కులు (20లక్షల రూపాయలు) లబ్దిదారులకు అందజేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణ రెడ్డి, తహసీల్దార్ అంజిరెడ్డి, గ్రంధాలయం చైర్మన్ అవెజ్ చిష్తి,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతాంశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## పేద గీత వృత్తిలోని మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణా శిబిరం

● కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారి సేవలు అభినందనీయం

● రాష్ట్రంలోనే ప్రధమంగా గౌడ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ప్రారంభం







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గౌడ సంఘము అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భువనగిరి పట్టణ నివాసి ఆమరజీవి డాక్టర్ అతికం పాండరీ దంపతుల స్మారకార్థం వారి కుమారుడు ఎన్నారై డాక్టర్ అతికం గిరి ఆర్థిక సహకారంతో కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా కల్లుగీత కార్మిక సంఘం చొరవతో సోమవారం రోజు మండల కేంద్రంలోని గౌడ సంఘం కార్యాలయంలో పేద గీతా వృత్తిలోని మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరం ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు మాట్లాడుతూ చేతి వృత్తులలోనే అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టి వృత్తిలో పనిచేస్తున్న గీత కార్మికుల కుటుంబాలు దినదిన గండంగా బతుకును వెల్ల దీయడం జరుగుతుందని జీవనోపాధి కోసం గత్యంతరం లేని పరిస్థితులలో వృత్తిలో కొనసాగుతున్నారని అట్టి వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గీతన్నల బతుకుల్లో మార్పులు లేనందున వారి కుటుంబ సభ్యులు కూడా తమ జీవనోపాధి కోసం ఒక పని ఎంపిక చేసుకోవాలనే ఉద్దేశంతో సోమవారం రోజు వారికి కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించడం జరిగిందని ఇట్టి కార్యక్రమాన్ని మహిళలు అంతా ఉపయోగించుకొని వారి జీవితాల్లో మార్పు తీసుకొచ్చే విధంగా ఉండాలని ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ఎన్ఆర్ఐ డాక్టర్ అతికం గిరికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ప్రతినిధులు నాతి శ్రీనివాస్ కి,నాతి గణేష్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నాతి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి బొడిగే వెంకన్న గౌడ్, డైరెక్టర్ లు రంగ స్వామి, బూడిద నాగరాజు, బత్తిని నర్సింహ, మాజీ అధ్యక్షులు పోనగాని జహంగీర్ గౌడ్,గౌడ సంఘము నాయకులు పరకాల వెంకన్న గౌడ్, లోడి శ్రీను గౌడ్, రంగ శేఖర్ గౌడ్,పోతాగని మల్లేశం గౌడ్, బూడిద శేఖర్ గౌడ్,నాతి భిక్షపతి, మహిళలు పంజాల పద్మ, లక్ష్మీ, జయశ్రీ, జ్యోతి, సావిత్రి,పూజ, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పెద్దీస్ కంటి ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 02:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని విద్యానగర్ లో సోమవారం రోజున డాక్టర్ పెద్దిస్ కంటి ఆసుపత్రిని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మంచి వైద్యం అందించాలని, అత్యాదునిక పరికరాలతో ఏర్పాటు చేసిన ఆసుపత్రి వైద్య సేవలను జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.కంటి వైద్య నిపుణులు డాక్టర్ పెద్ది సంతోష్ మాట్లాడుతూ నూతన టెక్నాలజీతో అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తామని దీన్ని జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం డా.పెద్ది సంతోష్ ను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్ భాష బోయిన రాజేష్, డాక్టర్ సిహెచ్ జగన్మోహన్ రావు, డాక్టర్ వి.రాజలింగం, కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, ఆసుపత్రి ఎం డి. పెద్ది మురళి,డైరెక్టర్ పెద్ది.సుకేష్, పసుపునూరి నాగభూషణం, పసుపు నూరి మనోహర్, గడ్డం సోము చంద్, డా. మానవ్, డాక్టర్ మోహన్, డాక్టర్ లింగా కిరణ్, డాక్టర్ విజయ్ శర్మ, డాక్టర్ కరణ్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ సంధ్యా ,సుదర్శన్ రెడ్డి, మంచాల రిషికేష్ ,నూనె వెంకటేష్, అశోక్, భాస్కర్, మందడి ఉపేందర్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు ప్రమాద బీమా పాలసీల బాండు పత్రాలు పంపిణీ

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్02:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో కల్లుగీత వృత్తి చేస్తున్న గీతా కార్మికులు 26 మందికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారి ప్రతినిధి నాతి శ్రీనివాస్,నాతి గణేష్ ల సహకారంతో కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరఫున కేంద్ర ప్రభుత్వ పోస్ట్ ఆఫీస్ లో ప్రమాద బీమా పథకాన్ని వారికి చేయించడం జరిగింది. ఈ పథకంలో ఎలాంటి ప్రమాదాల సందర్భంగా ఆయిన వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక భరోసా కల్పించబడుతుంది.ఈ సందర్భంగా వారికి పాలసీ పత్రాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మోటకొండూరు మండల అధ్యక్షులు బొడిగ బిక్షపతి, ముత్తిరెడ్డిగూడెం స్థానిక సొసైటీ అధ్యక్షులు బొడిగ వెంకన్న, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొమ్మగాని ప్రభాకర్ మరియు గ్రామ గీత కార్మిక సోదరులు పాల్గొన్నారు.






## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

### - బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సతీష్

**తొలి అక్షరం/నరసింహుల పేట జూన్ 02:** రాష్ట్ర అవతరణ దినోథ్యావం సందర్భంగా నర్సింహులపేట మండల కేద్రంలో సురబోయిన సతీష్ అద్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింధి ఈ కార్యక్రమములో మండల ప్రధాన కార్యదర్శి ఎరనాగి కుమారస్వామి ,మండల ఉపాధ్యక్షులు నీలకుర్తి సత్యనారాయణ రెడ్డి ,యువ మోర్చా అధ్యక్షులు పొడుపుగంటి ఆంజనేయులు, బూత్ అధ్యక్షురాలు భానోత్ రమేష్ ,శారద రెడ్డి ,తాడబోయిన మహేష్ పాల్గొనడం జరిగింధి

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**తొలి అక్షరం/కాజిపేట్ జూన్ 3:** కాజిపేట్ మండలం కడిపికొండ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్మెట్ట వెంకటరమణ గౌడ్, మాజీ కార్పొరేటర్ బస్కె శ్రీలేఖ కృష్ణ, 45వ డివిజన్ అధ్యక్షులు సట్ల సదానందం గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్, గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శీలం రమేష్ కుమార్, ఆకారపు శివాజీ, నర్మెట్ట వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 02:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో సోమవారం రోజు జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలలో భాగంగా 2024-25 విద్యా సంవత్సరానికి పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు.ఆ క్రమంలో ఆలేరు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినిలు సుమయ్య (542 మార్కులు) నసియా జబీన్ (535)లు కార్యక్రమ ముఖ్య అతిథి తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు,అడిషనల్ కలెక్టర్లు జి.వీరారెడ్డి, ఏ.భాస్కర రావు,జిల్లా విద్యాధికారి కే.సత్యనారాయణ ఏడీ ప్రశాంత్ రెడ్డి చేతులమీదుగా సైకిళ్లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల,ఉపాధ్యాయులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, పరమేశ్వర రావు, మేఘరాజు విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను పుర ప్రముఖులు పలువురు అభినందించారు.

## గోవింద్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్02:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామరం మండలం మేడిపల్లి గ్రామం మాజీ సర్పంచ్ గోవింద్ నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్ , బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.







## తెలంగాణ అవతరణ దినోత్సవం

### - జాతీయ జెండాను ఆవిష్కరించిన తహసీల్దార్ సునీల్ రెడ్డి

**తొలి అక్షరం/దంతాలపల్లి జూన్ 02:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండల కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామాలలో కూడా జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీల్ రెడ్డి జాతీయ జెండాని ఆవిష్కరించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుగులోతు బట్టు నాయక్ హాజరై స్వాతంత్ర్య సమరయోధులకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాసు,కార్యదర్శి వెంకన్న, పొన్నోటి బాలాజీ, శ్రీనివాస్ రెడ్డి, బొల్లం వీరన్న, సంపత్,నెహ్రూ,ఇమామ్,కారోబార్,రెవిన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది, ప్రింట్,మీడియా,మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్02:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా యాదాద్రి బోనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ , సహచర తాజామాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి , బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 02:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమంత రావు , డిసిపి అక్షాంక్ష్ యాదవ్,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. పతాక ఆవిష్కరణ అనంతరం రైతులకు వరి వంగడాలను అందచేసినారు.

## నూతన ఎస్‌పిఎమ్ బాధ్యతల స్వీకరణ

**తొలి అక్షరం/మహా ముత్తారం, జూన్ 2 :** మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఉప తపాలా కార్యాలయంలో సబ్ పోస్ట్ మాస్టర్ గా బుర్రి శ్రీనివాస్, సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ స్వంత గ్రామంలో విధులు నిర్వహిస్తున్నందుకు, చాలా సంతోషంగా ఉందన్నారు. సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని ప్రతి ఇంటికీ పోస్టాఫీసు పథకాలను చేరవేసేలా కృషిచేస్తానని తెలిపారు. సేవింగ్స్ బ్యాంక్, రికవరింగ్ డిపాజిట్,సుకన్య,ఆర్ పి ఎల్ ఐ వంటి మొదలగు పథకాలను, ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**తొలి అక్షరం/దంతాలపల్లి జూన్ 2:** బిఆర్ఎస్ పార్టీ దంతాలపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అరవై ఏళ్లుగా తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన రోజు,స్వపరిపాలనతో బంగారు తెలంగాణకు పునాది పడిన రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బారాస పార్టీ జెండాను ఆవిష్కరించారు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు... ఆత్మగౌరవ ఉద్యమమే ఊపిరిగా 60 ఏళ్ల ఆశ నెరవేరిన రోజు ఈరోజు నాలుగున్నర కోట్ల ప్రజల స్వప్నం సాకారం అయిన రోజు అని మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి.. బారాస పార్టీ మండల యువజన అధ్యక్షులు వీరబోయిన కిషోర్ మరియు బారాస పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ అంకం సోమేశ్వర్. బారాస పార్టీ మండల నాయకులు నాగిరెడ్డి వెంకటరెడ్డి,బారాస పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్ల రామకృష్ణ, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు తండా రాములు, రొయ్యల సురేష్,మద్దుల సుధాకర్ రెడ్డి,గుండగాని యాకయ్య, మాజీ సర్పంచులు మాలోత్ వినోదా శీను, ధర్మారపు నాగయ్య,మాజీ ఎంపిటీసీలు దుబ్బాకల వెంకన్న, బారాస పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పాక ధర్మయ్య, మాజీ వార్డు సభ్యులు గంధసిరి వెంకన్న, బారాస పార్టీ ముఖ్య నాయకులు మంగి రామ్మూర్తి, రాచకొండ రామ్మూర్తి,చిరగాని సుధాకర్,చామకూరు వెంకన్న, బాధ నరసయ్య, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు యాకూబ్ శేఖర్,కృష్ణ, ధర్మారపు హరీష్, పిటి వెంకన్న, వెంకన్న,నరసయ్య, ఉప్పలయ్య, శ్రీనివాస్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం

- మండల పట్టణ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను మరియు బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరణ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 02:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడిగిడుతున్న సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సోమవారం రోజున జాతీయ జెండాను మరియు టిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది .సుదీర్ఘకాలం 14 సంవత్సరాల పోరాటం తర్వాత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన తెలంగాణకు రెండుసార్ల ముఖ్యమంత్రి ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపచేసిన గొప్ప నాయకులు కేసీఆర్ మరి తెలంగాణ అవతరణ దినోత్సవం ఈసందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి,మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ అఫ్రోజ్, మండల నాయకులు ఐటిపాముల సత్యనారాయణ, కళ్లెం మారయ్య, పల్సంరాజు, పబ్బు స్వామి, ఓరుగంటి స్వామి, కొమురెల్లి సంజీవరెడ్డి, ఐటిపాముల ప్రభాకర్, కల్కూరి రాములు, మాజీ ఎంపీపీ శ్రీరాముల నాగరాజు, మర్రి ఐలయ్య,ఎదురుగట్ల రాములు, కొమ్మ గాని వెంకటేశం, గంగారం రమేష్ ,కొండూరు వెంకటేశం, పబ్బు వెంకటరమణ, ఓరుగంటి స్వామి, పల్లెర్ల రామచంద్రం, కాసుల పెద్దులు,మోతే మల్లేశం మోతే వెంకటేశం, కోనపురి శ్రీశైలం, నాగేల్లి యాదగిరి, బ్యాటరీ సలీం, పోలేపాక బిక్షపతి, కడమంచి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపురంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

- శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 02:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది మరియు తెలంగాణ రాష్ట్ర సాధనకై ఆవిర్భవించిన పార్టీ బిఆర్ఎస్.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మరియు ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆజ్ఞ చిరసా వహిస్తామని మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య ఆదేశాను అనుసారంగా బిఆర్ఎస్ జెండాను కూడా ఎగరవేసి రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన తెలంగాణ అమరవీరులను స్మరించుకొని గ్రామపంచాయతీ ఆవరణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి గ్రామ పెద్దలు మాట్లాడుతూ తెలంగాణ కొట్లాడి తెచ్చుకున్నాము అమరవీరుల త్యాగాల ఆత్మ బలిదానాల వల్ల తెలంగాణ రాష్ట్రాన్ని గెలుచుకున్నాము. పోరాడిన నాయకులు మరియు రాష్ట్ర సంపన్న కుల వర్గ బేధాలు లేకుండా రాష్ట్రాన్ని సాధించుకొని దేశంలో అతిపెద్ద ఆర్థిక రాష్ట్రంగా సమానవత్వ మార్గంలో నడుచుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గౌడ శ్రీశైలం , మాజీ సర్పంచ్ మోతే శ్రీరామ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పల్లెపాటి మాధవులు,కారింగుల కిష్టయ్య, చల్లూరి స్వామి, శిఖ నరసింహులు, మంద కృష్ణ, పిట్టల ఆంజనేయులు, పుర్మ మల్లేష్ ,కర్రె చంద్రశేఖర్, దుద్దురు రాజు, ఇండ్ల ప్రసాద్, దుద్దురు సిద్దులు, గుజ్జ కనకరాజు, ఓరుగంటి శివప్రసాద్,దాసరి మల్లేష్, బతేపు నరసింహులు, ఓరుగంటి శ్రీధర్,కర్రె మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం) మండల బిఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షుల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడిగిడుతున్న సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సోమవారం రోజున జాతీయ జెండాను మరియు బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది .సుదీర్ఘకాలం 14 సంవత్సరాల పోరాటం తర్వాత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన తెలంగాణకు రెండుసార్ల ముఖ్యమంత్రి ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపచేసిన గొప్ప నాయకులు కేసీఆర్ మరి తెలంగాణ అవతరణ దినోత్సవం ఈసందర్భంగా మండల కేంద్రంతో పాటు ఆయాగ్రామాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పార్టీ జెండాను మరియు జాతీయ జెండాను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు బీసు చందర్ గౌడ్,మాజీ ఎంపిటిసి యాస కవిత, యాస ఇంద్రారెడ్డి, ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, శంతన్ రాజు,బాషబోయిన ఉప్పలయ్య యాదవ్,కొమిరెల్లి నర్సిరెడ్డి, గొడ్డటి శ్రీనివాస్ యాదవ్, తుమ్మల మహేందర్ రెడ్డి,కాలే మల్లేష్,లగ్గాని రమేష్,తుమ్మల రవిందర్ రెడ్డి, కోసన నర్సయ్య, తోలుపునూరి నర్సయ్య, నాగం నర్సిరెడ్డి, బట్టు వీరయ్య, తదితరులు ఆయాగ్రామాలలో పాల్గొని జాతీయ పతాకాన్ని మరియు బిఆర్ఎస్ జెండాను ఎగురవేశారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఎగురవేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 02:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట,ఆలేరు పట్టణ కేంద్రాల్లో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. యాదగిరిగుట్ట పట్టణ కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో, ఆలేరు పట్టణంలోనీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో , ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో , ఆలేరు మార్కట్ కమిటీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. పద్మ శ్రీ అవార్డు అందుకున్నా ఆసు యంత్రం రూపశిల్పీ మల్లేష్ కి గద్దర్ అవార్డు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

## కాంగ్రెస్‌తోనే పేదల ఇంటి కల సహకారం అవుతుంది

- పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల సహకారం అవుతుందని, పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి లు అన్నారు.నెక్కొండ మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వివిధ గ్రామాలకు చెందిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీకి ముఖ్య నాయకులు యూత్ నాయకులు మహిళ నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ పతాకాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి ఆవిష్కరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నాటి అమరవీరుల త్యాగాలను కొనియాడారు మరియు మరొక రాష్ట్రంలో పార్టీని నష్టపోతామని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన సోనియా గాంధీ సాహసాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ తాజామాజీ ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్02:** జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ముందుగా కలెక్టర్ రిజ్వాన్ పాషా, ఇతర అధికారులు పువ్వుల బొకేతో స్వాగతం పలికారు. ఆతర్వాత తెలంగాణ రాష్ట్ర సాధనకోసం అమరవీరుల స్థూపం వద్ద పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనగామ జిల్లాలో చేసిన అభివృద్ధి సంక్షేమంపై సందేశాన్ని జనగామ జిల్లా ప్రజలకు అందజేశారు.ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా అధికారులకు నిర్వహించిన క్రీడా పోటీలకు సంబంధించిన బహుమతులను అందజేశారు. అదే విధంగా సీఎం కప్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అవార్డులు అందజేశారు. పలువురికి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఉత్తర్వులను అందజేసారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు కార్యక్రమాలను వీక్షించి వారిని అభినందించారు.ఏర్పాటు చేసి స్టాల్స్ ని వీక్షించారు.ఆ తర్వాత ఫైర్ ఇంజన్ వాహనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా న్యాయమూర్తులకు, సమరయోధులకు, అధికారులకు, అనధికారులకు, పాత్రికేయులకు విద్యార్థులకు, జిల్లా ప్రజలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలిపారు. దశాబ్దాల కల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. ఆరు దశాబ్దాల పోరాటం, ఆ త్యాగాల ఫలంగా 2014 జూన్ 2న 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగానే కాదు. ప్రపంచం నలుమూలలలో ఉన్న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా వారందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచస్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగా రైజింగ్-2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యానికి తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందించడంతో పాటు జిల్లాలో జరిగే వివిధ కార్యాక్రమాలను విజయవంతంగా పూర్తి చేయడంలో జిల్లా యంత్రాంగం విశేషంగా కృషి చేసిందని. గత సంవత్సరం ఆగష్టు 29 న జిల్లాలో జరిగిన గవర్నర్ పర్యటన, ఈ సంవత్సరం మార్చి 16 న స్టేషన్ ఘనపూర్ లో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి బాట కార్యాక్రమాన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను భాధ్యతాయుతంగా నిర్వహించి విజయవంతం చేశారన్నారు.జిల్లాలో వివిధ సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేసేందుకు నిరంతరం సమీక్షలు, పర్యవేక్షణ చేస్తున్న జిల్లా కలెక్టర్ కి, అదనపు జిల్లా కలెక్టర్లకు శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం నిమగ్నమవుతున్న డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ లకు, ఇతర పోలీస్ అధికారులకు, సిబ్బందికి అభినందనలు. వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా నిరంతరం ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వారికి అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పథకాల ఫలాలు చివరి గడపకు చేరేలా తమ వంతు సహకారం అందిస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు నా ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాల, బాలికలకు ఆశీస్సులు.అందరికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.




## ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామ పంచాయతీ కార్యాలయాలు వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తహసీల్దార్, మండల పరిషత్,పోలీసు స్టేషన్, మండల శాఖ గ్రంధాలయం,మండల కేంద్రంతో పాటుగా ఆయాగ్రామాల పంచాయతీ కార్యాలయాలు వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆయాశాఖల అధికారులు ఎగరవేయడం జరిగింది.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కృష్ణవేణి స్కూల్ విద్యార్థుల ప్రదర్శన



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 02:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పండుగలో వివిధ శాఖల అభివృద్ధి ప్రదర్శనలతో పాటు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలు అలరించారు.ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన విద్యార్థుల నృత్య ప్రదర్శన తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల ప్రతిబింబించేలా చేసిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులకు శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి మరియు ప్రభుత్వ అధికారుల చేతుల మీదుగా జ్ఞాపిక అందజేసి అభినందించారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ అఖిలకు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలలో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ మారం రాము



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెక్కొండ పట్టణ సొసైటీ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, జాతీయ జెండాను ఆవిష్కరించిన.నెక్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మారం రాము , సీ ఈ వో మోడెం సురేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.భారత రాష్ట్ర సమితి మండల నాయకులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు....

**- జెండా ఆవిష్కరణ చేస్తున్న పోష బోయిన. మల్లేశం**

**తొలి అక్షరం/రామన్నపేట, జూన్ 2:** రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి, తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులు అర్పించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**● బిఆర్ఎస్ నాయకులు గుడిపూడి నవీన్ రావు ఆధ్వర్యంలో**




**తొలి అక్షరం/మరిపెడ జూన్ 2:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడంలో మూలరాయి కెసిఆర్ అని అన్నారు ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం వేలమంది బలిదానాలు చేసుకున్నారు అన్నారు తెలంగాణ మనకు ఎవరు ఊరికే ఇవ్వలేదు కొట్లాడి తెచ్చుకున్నాం అన్నారు స్వపరిపాలనలో బంగారు తెలంగాణకు పునాదిపడిన రోజు ఇది అన్నారు 60 ఏళ్ల తెలంగాణ ప్రజల చిరకాల కోరిక నెరవేరిన రోజు అన్నారు ఈ సందర్భంగా గుండెపుడి గ్రామ పార్టీ నాయకులతో మాట్లాడి కష్టపడి పని చేయాలి వచ్చే ప్రభుత్వం మనదే రానున్న పంచాయతీ ఎన్నికలపై దృష్టి సారించాలి ప్రజలతో ప్రజా సమస్యలపై పోరాడండి అంటూ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారుఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీలు జడ్పీటీసీలు మండల నాయకులు గ్రామస్థాయి మాజీ సర్పంచ్ ఎంపీటీసీ స్థాయి నాయకులు కార్యకర్తలు అదేవిధంగా గుండెపుడి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో జాతీయ జెండా

**● ఆవిష్కరించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో నర్సంపేట నియోజకవర్గం టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,కొబ్బరి కాయ కొట్టి జాతీయ జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయం గుడి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్,మండల సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ, ఎండి షబ్బీర్, గరికపాటి హనుమంతరావు,మిట్ట నరసింహారెడ్డి,ఆవుల శీను, బండి శివ,ఈదునూరి ప్రభాకర్. నాగయ్య. ఈదునూరి దిలీప్. మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు తాటపర్తి నాగేంద్రమ్మ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారావు శిరీష, మార్కెట్ డైరెక్టర్లు దూదిమెట్ల కొమురయ్య,రావుల మహిపాల్ రెడ్డి. కొత్తపల్లి రత్నం. వరంగల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్,నెక్కొండ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్ర బోయిన శ్రీకాంత్, వివిధ గ్రామ నాయకులు పూసలపాటి రాజు. దూదిమెట్ల రాజు. ఆవుల రాజు. పసునూటి లక్ష్మీనారాయణ. నారాయణ. బోల్లబోయిన సురేష్. లౌడియా సామ్య. బాదావత్ వెంకట్రావు. బానోతు మోహన్ రమేష్. వేణు. వీరభద్ర. మరియు వివిధ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను సన్మానించిన గ్రామ పెద్దలు

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 2:** వెల్లంకి గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల బృందం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఘనంగా సన్మానించింది. ఉపాధ్యాయుడు మోటే సత్తయ్య సభను ఉద్దేశించి ఉద్యమాలు జరిగాయని ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక ఉద్యమకారులను గుర్తించవలసిన అవసరం ఉందని చెప్పారుఅదేవిధంగా గ్రామంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న డాక్టర్ ఎన్ అశోక్. బతుకమ్మ తల్లి కళాబృందం అధ్యక్షుడు తాటిపాముల లింగస్వామి నీ ఆహ్వానించి ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు. మాజీ సర్పంచ్ పున్న నరసింహ. మాజీ ఎంపీటీసీలు తాటిపాముల శేఖర్ గౌడ్. బర్ల బాబురావు. కేఎల్బి ఫౌండేషన్ అధ్యక్షులు కొంగరి గోవర్ధన్. జిల్లా నాయకులు పున్న రమేష్. వలందాస్ కృష్ణమూర్తి. చిక్క బాబురావు. ఈ పూరి సత్యనారాయణ. వనం నరసింహ. రావిటి రమేష్. ఉపాధ్యాయులు. కొంగరి జానయ్య. మదూరి మురళీధర్ రావు. మిరియాల సత్తయ్య కూరెళ్ల భాస్కరాచారి. రాపోలు విగ్నేశ్వర్ తదితరులు పాల్గొన్నారు



# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 2:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెక్కొండ మండల కేంద్రం లో తెలంగాణ తల్లి సెంటర్ లో బి,ఆర్,యస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమన్న,మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి,మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు గాదె భద్రయ్య,పార్టీ అధ్యక్షులు కొణిజెటి బిక్షపతి,కారింగుల సురేష్ గౌడ్,ఈదునూరి యాకయ్య,పట్టణ మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన వీరబాద్రం,తోట సాంబయ్య,ఈదునూరి వెంకన్న,మాజీ సర్పంచ్ లు మాదాసు అనంతలక్ష్మి రవి, శీలం వెంకన్న,బల్ల వెంకన్న,లింగాల విజయవెంకన్న,మాజీ ఎంపీటీసీ బానోత్ కవితగోపినాయక్,సునీతలింగ్య నాయక్,నాయకులు గరికపాటి కృష్ణ రావు, శ్రీనివాస్, చల్ల కిషన్ రెడ్డి,ఆగే సాంబయ్య, చాడ యాదవ రెడ్డి,భాస్కర్ రెడ్డి,నాదెండ్ల ప్రసాద్,మాతంగి రాజు,గై శోభన్,కూరపాటి నాగేష్, సిరిపోతుల సురేష్, బీ ఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు,ఈదునూరి శ్రీనాథ్, ఆకులపెల్లి నరేష్,రేగుల అశోక్,బోనాల హరీష్,రాపాక విజేందర్,కొయ్యడ శ్రీనివాస్,దయాకర్,గంద్రకోటి నరేందర్,పోలిశెట్టి చరణ్,నవీన్,పలుసం రాజేందర్,మునిగే అశోక్,తదితరులు పాల్గొన్నారు



## కామ్రేడ్ బడుగు వెంకటయ్య 19వ వర్ధంతి

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 2:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో కామ్రేడ్ బడుగు వెంకటయ్య 19వ వర్ధంతి ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని గుర్రం యాదగిరిరెడ్డి శాసనసభ్యులుగా ఉన్న సందర్భంలో పేద ప్రజల కొరకు పాటుపడి, ప్రజల మన్ననలు పొందాడని పోరాడే వానిదే ఎర్రజెండా అన్న విధంగా ప్రతి గ్రామంలో తిరుగుతూ గ్రామ శాఖలను ఏర్పాటు చేసి పార్టీ ప్రతిష్టతకు నిరంతరం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు .సిపిఐ మండల పార్టీ కార్యదర్శి ఊట్కూరి నరసింహ మాట్లాడుతూ రామన్నపేటలో ఎర్రజెండా పార్టీ అంటే బడుగు వెంకటయ్య అని పేద ప్రజలకు నిలువెత్తు మనిషి అని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, వీరమల్ల వెంకటయ్య ,ఊట్కూరి భగవంత, గంగాపురం వెంకటయ్య ,రచ్చ యాదగిరి, కడమంచి జగన్నాథం పంతులు ,వీరమల్ల ముత్తయ్య, సంగిశెట్టి పాండు, బడుగు సదా ,బడుగు రఘు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన రంజిత్ రెడ్డి, హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని ముదిగొండ గ్రామంలో చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఆయన దశదిన కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటం పై పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట నియోజకవర్గం టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆవుల శ్రీనివాస్, ముదిగొండ గ్రామ నాయకులు శ్రీధర్ మరియు నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పరామర్శించిన మహబూబాబాద్ జిల్లా ప్రముఖులు



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 2:** సికింద్రాబాద్ యశోద హాస్పిటల్‌లో ఇటీవల మోకాలి శస్త్ర చికిత్స చేయించుకొని హైదరాబాద్‌లో వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న మాజీ మంత్రిని పరామర్శించిన తిరుమల నర్సరీ ప్రొప్రైటర్ జాతీయ బిసి సంక్షేమ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బండారు వెంకట రమణ, మహబూబాబాద్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కామ సంజీవ రావు, మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**తొలి అక్షరం/రాయికల్ జూన్ 02:** రాయికల్ మండల మరియు పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద జాతీయ జెండా మరియు బి.ఆర్.యస్ పార్టీ జెండా ఆవిష్కరించి ఘనంగా వేడుకలు జరపడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర సాధనలో అమరులైనవారందరికి నివాళులు అర్పించి, ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. భవిష్యత్ లో తెలంగాణా రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకక్షించడం జరిగింది. బి.ఆర్.యస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్ కుమార్, మండల ,పట్టణ కో ఆర్డినెటర్ తురగ శ్రీధర్ రెడ్డి, ఏఎంసి మాజీ ఛైర్మన్ మారంపెల్లి రాణిలు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన నర్సంపేట నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

- నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ ఎర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక అంబేద్కర్ సెంటర్లో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ జోహార్ పలికారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో కీలక పాత్ర పోషించిన శ్రీమతి సోనియా గాంధి కీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు,రేషన్ కార్డులు యువ వికాసం మంజూరు పత్రాలను ఈ సందర్భంగా లబ్దిదారులకు అందజేశారు. అదే విధంగా రైతులకు ఎకకాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనికి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కీ అశోక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్ మండల సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు,ఈదునూరి సాయికృష్ణ,ఎండి షబ్బీర్,గరికపాటి హనుమంతరావు,మెట్టు నరసింహారెడ్డి,ఆవులశీను, బండి శివ,ఈదునూరి ప్రభాకర్,నాగయ్య, ఈదునూరి దిలీప్,మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు తాటపర్తి నాగేంద్రమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారాపు శిరీష,మార్కెట్ డైరెక్టర్లు దూదిమెట్ల కొమురయ్య,రావుల మహిపాల్ రెడ్డి,కొత్తపల్లి రత్నం,బోడ శ్రీకాంత్ మైనారిటీ నాయకులు ఎండీ అన్వర్ ఆఫ్జల్ ఎండీ ఇబ్రహీం పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్ర బోయిన శ్రీకాంత్,వివిధ గ్రామ నాయకులు పూసలపాటి రాజు,దూదిమెట్ల రాజు, రావుల రాజు,పసునూటి లక్ష్మీనారాయణ,నారాయణ, బోల్లబోయిన సురేష్, లౌడియా సామ్య,బాదావత్ వెంకట్రావు, బానోతు మోహన్ రమేష్,వేణు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న నీర్నంల అఖిలపక్ష నాయకులు







**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 2:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామం మధ్యలో నుండి 33 కెవి హై టెన్షన్ లైన్ ను లక్ష్మాపురం వరకు వేయడం జరుగుతున్నది గ్రామం మధ్యలో నుంచి వేయడం ద్వారా హై టెన్షన్ కరెంటు ద్వారా భవిష్యత్తులో గ్రామంలో ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది అని గుర్తించిన గ్రామ అఖిలపక్ష నాయకులు గతంలో సర్వే చేసిన భూముల్లో నుండి మాత్రమే హై టెన్షన్ కరెంటు వేయాలని రామన్నపేట మండల విద్యుత్ అధికారులకు అఖిలపక్షం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తాజా మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవిటిఆర్ఎస్ మండల నాయకులు చిప్పలపల్లి రవీందర్ ఆవుల శ్రీధర్ నోముల తరుణ్బిజెపి మండల నాయకులు సుర్వి. మల్లేశం సిపిఎం మండల నాయకులు నాగటి లక్ష్మణ్ ఏబూసి రవి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కట్ట కుమార్ సుర్వి మచ్చ గిరితదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు

- అందజేసిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ డాక్టర్ రామచంద్రు నాయక్

**తొలి అక్షరం/మరిపెడ జూన్ 2:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు అదే స్టేజి పైన గౌరవ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ చేతుల మీదుగా గుండెపుడి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులు అయినటువంటి ఆడెపు నీలమ్మ రేఖ ఉప్మా ఉండగానే యాదమ్మ లకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే మిగతా లబ్ధిదారులందరికీ కూడా ఇండ్ల పట్టాలు మంజూరు చేస్తాం ఇది నిరంతర ప్రక్రియ రానివారు ఎవరు బాధపడాల్సిన అవసరం లేదు అని అన్నారు ఈ కార్యక్రమంలో గుండెపుడి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరబోయిన ఉప్పలయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం వెంకట్ రెడ్డి కళింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## చెన్నకేశ్వర స్వామి వార్షికోత్సవానికి శాశ్వత విరాళం అందజేసిన బూరుగు ఫ్యామిలీ



**తొలి అక్షరం/రామన్నపేట, జూన్ 2:** మండల కేంద్రంలోని ప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ చెన్నకేశ్వర స్వామి దేవాలయం వార్షికోత్సవానికి శాశ్వత నిధిలో భాగంగా రామన్నపేట పట్టణానికి చెందిన బూరుగు లింగయ్య - లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు బూరుగు దశరథ, బూరుగు వెంకటేశం, కుటుంబ సభ్యులు సోమవారం చెన్నకేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్, కమిటీ సభ్యులకు 20వేల రూపాయలను విరాళంగా అందజేశారు. చెన్నకేశ్వర స్వామి ప్రతి సంవత్సరం నిర్వహించే వార్షికోత్సవంలో భాగంగా కళ్యాణ్ ఉత్సవానికి ఈ శాశ్వత విరాళం ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తెలిపారు. కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్, సభ్యులు గోదాసు సుగ్రీవులకు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ప్రతి దేవాలయంలో నిర్వహించే అన్నదాన, ఇతర కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా శాశ్వత నిధులను ఏర్పాటు చేశామని, చెన్నకేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవాలకు ఉపయోగపడే విధంగా శాశ్విత నిధిని ఏర్పాటు చేయతలి పెట్టామని అందులో భాగంగా బూరుగు లింగయ్య - లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మొదటి విరాళంగా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కామిశెట్టి రాధా కిషన్, గంజి నరేష్, సోమనరసింహ చారి (సుచిత్ర) గోపాల్, మునీశ్వర్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన ప్యాక్స్ వైస్ చైర్మన్ పద్మ ఐలయ్య




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 02:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు ప్రాధమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా ఆ సంఘం వైస్ చైర్మన్ బండ పద్మ ఐలయ్య జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు అమరులైన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి, తాళ్లపల్లి స్వామి, బుషిపక సుజాత, ఆకుల వెంకటేశ్వర్లు, కారుపోతుల ముత్యాలు, బయ్యని చంద్రశేఖర్,జిట్ట లక్ష్మయ్య,కంచర్ల అశోక్ రెడ్డి, దేవసరి రాములు, పురుగుల మల్లయ్య, సామ పద్మరెడ్డి, కొనతం వరలక్ష్మి,పెండెం నరహరి,ఎస్కే యాకుబ్,సుంకరబోయిన సందీప్,మామిడి కిషన్ రావు, జెటంగి సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## అమరుల త్యాగ ఫలితం "తెలంగాణ రాష్ట్రం"

- మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్ది రాజేష్, ఆధ్వర్యంలో ఘనంగా పతాకా విష్కరణ..




**తొలి అక్షరం/నెల్లికుదురు/జూన్ 2:** అమరవీరుల త్యాగ ఫలితం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని మండల యూత్ అధ్యక్షులు మద్ది రాజేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల యూత్ అధ్యక్షులు మద్ది రాజేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి, అమరులైన అమరవీరులకు నివాళులు అర్పించారు. జాతీయ పతా పతాక ఆవిష్కరణ కార్యక్రమంను నిర్వహించి, అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ,వారు అమరుల ఆశయ సాధన దిశగా రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు.బడుగుబలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమె కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కిసాన్ సెల్ కో ఆర్డినేటర్ పెరుమాళ్ళ గుట్టయ్యగౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం కోసం 60 ఏళ్లు తొలి దశ ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అమరుల త్యాగాలను చూసి కాంగ్రెస్ పార్టీ తల్లి సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 1200 మంది విద్యార్థులు త్యాగంతో సకలజనులు సమ్మెలు, సబ్బండ వర్గాల ప్రజలు ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధిస్తే,60 వేల కోట్ల మిగులు రాష్ట్రంగా ఉన్న దాన్ని, 7లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీసారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలంలోనే ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నామన్నారు.భారతదేశ చరిత్రలో ఏక కాలంలో రైతులకు 2లక్షల రుణమాఫీ చేసి రైతులను అప్పుల నుండి విముక్తి చేసామన్నారు.మహిళ తల్లులకు ఉచిత బస్సు 500 కే గ్యాస్ సిలిండర్ ఇచ్చామన్నారు.ఇప్పుడు రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 5లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామన్నారు. గడచిన పది సంవత్సరాలలో ఒక రేషన్ కార్డు ఇవ్వకుండా మోసం చేస్తే... ప్రస్తుతం అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్న మన్నారు.దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఇవ్వని సన్న బియ్యాన్ని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు.డిసిసి ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు గుగ్లోత్ బాలాజీ నాయ క్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెల్ల వెంకటేష్,రాస వెంకట్ రెడ్డి,ఇట్టే దేవేందర్ రెడ్డి,పెరుమాండ్ల మల్లేష్,మాదరి ప్రశాంత్,బొమ్మిడి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన మహబూబాబాద్ జిల్లా జేఏసీ



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 2:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపంకి నివాళులు అర్పించిన మాజీ జేఏసీ చైర్మన్ డా"డోలి సత్యనారాయణ తదితరులుఈ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం అంటేనే ఒక త్యాగం ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే ఈనాటి తెలంగాణ రాష్ట్రం ఎన్నో కష్టాలు పడి ఎంతో త్యాగం చేసి తెలంగాణ ని సాధిస్తే గత ప్రభుత్వం బి ఆర్ ఎస్ పట్టించుకోలే ఎలాంటి గౌరవం ఇవ్వలే అమరవీరుల కుటుంబాలకు ఎలాంటి న్యాయం జరగలేదు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలకే పరిమితం అయిందని ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఉద్యమమే మొదలు పెడతాం అని ప్రభుత్వన్నీ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకి,అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లి సుధాకర్, ఎండి ఫరీద్, ఎండి వహీద్, నలమాస సాయి,మైస నాగయ్య,ఇరుగు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయ సాధన దిశగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి

● బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి.

● ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం..



**తొలి అక్షరం/నెల్లికుదురు/జూన్ 2:** అమరుల ఆశయ సాధన దిశగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ల యాదవ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అమరవీరుల త్యాగం వృధా పోలేదని నాడు సోనియాగాంధీ వారి త్యాగాన్ని గుర్తుచేసుకొని తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ తప్ప మరే పార్టీ ఉన్న కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదన్నారు. సోనియాగాంధీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు హెచ్,వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు యాకయ్య, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్, నాయకులు చట్ల యాకయ్య, కొమురెల్లి, వరి పెల్లి ఉప్పలయ్య,డాక్టర్ వెంకటేశ్వర్లు,మంచాల వెంకన్న, పయ్యావుల, బిక్షం, జాదు నాయక్, మద్ది వెంకన్న, మట్ట వెంకటరెడ్డి. హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

● జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ జాటోత్ రామ్ చందర్ నాయక్, అలరింపజేసిన చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 2:** మహబూబాబాద్ కలెక్టరేట్ ఆవరణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్, ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విప్ ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి.ఈ సందర్భంగా విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్ చేతులమీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ పంపిణీ చేశారు.అంతకుముందు పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యమురళీ నాయక్ , అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.వీర బ్రహ్మచారి, డీఎఫ్ఓ విశాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమర వీరుల త్యాగఫలం తెలంగాణ స్వరాష్ట్రం

● తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ జంపాల



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 2:** సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో గార్ల మండల కేంద్రంలోని తెలంగాణ అమర వీరుల స్మారక స్థూపం వద్ద తెలంగాణ అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు.అనంతరం విశ్వ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడం లేదని విశ్వ ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ పాలకుల అసమర్ధత, నిధుల దుర్వినియోగం, అవినీతి, బంధుప్రీతి, ప్రాంతీయ వివక్షత, ప్రాంతీయ నిధుల మళ్లింపు, నీళ్ల దోపిడీ తదితర అవలక్షణాలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకిగా మారాయని అన్నారు. అధికార పంపిణీ, నిధుల పంపిణీ అన్ని ప్రాంతాలకు సమానంగా జరగకుండా చేస్తూ ప్రాంతాల, సమూహాల,కులాల,తెగల మధ్య అసమానతలను ప్రోత్సహించడం పాలకులకు సరైనది కాదని ఆయన పాలకులను హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలో అంతర్గత జల దోపిడికి,నిధుల దోపిడీకి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచిందన్నారు. ఒక్క జిల్లాకు ముగ్గురు మంత్రులను కేటాయిస్తూ కొన్ని జిల్లాలకు అసలు మంత్రులనే కేటాయించకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కాళోజీ మాటలను గుర్తు చేస్తూ "ప్రాంతేతరుడు దోపిడీ చేస్తే ప్రాంతం దాటే దాకా తన్ని తరుముదాం – ప్రాంతం వాడే దోపిడి చేస్తే ప్రాంతంలోనే పాతర పెడదాం" అనే నినాదంతో తెలంగాణ ప్రజలు అంతర్గత దోపిడి, వివక్షతలను ఎదిరిస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కేవలం సంక్షేమ కార్యక్రమాలే అభివృద్ధిగా భావించడం వల్ల భవిష్యత్తు సమాజానికి తీరని అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు వజ్రం నాగేశ్వరరావు, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, సిపిఐ నాయకులు పోతుల నరసింహారావు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ, దీకొండ రాము, మాలోత్ శాంతి కుమార్, తెలంగాణ ఉద్యమకారులు నాగాచారి, ఎస్కే జానీ, మల్లి బాబు, పిల్లలమర్రి వీరస్వామి, కొమ్మరాజు జగదీష్, శ్రీను, పల్లెబోయిన మోహన్ యాదవ్, వల్లపు దాసు వెంకటేశ్వర్లు, మధులకర్ శివాజీ, ఎట్టి రామ దొర,బాలాజీ నాయక్, కాముని శ్రీనివాస్, కత్తి బాలరాజు,మైస ఐలేష్, మహిషా అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వం పచ్చిరొట్ట విత్తనాల ధరలను తగ్గించాలి

● సిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు డిమాండ్



**తొలి అక్షరం/నెల్లికుదురు/జూన్ 2:** ప్రభుత్వం వెంటనే పచ్చిరొట్ట (జిలుగులు) విత్తనాలు ధరలు తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి సంపల్లి సైదులు డిమాండ్ చేశారు. సోమవారం నెల్లికుదురు మండల కేంద్రంలో సిపిఎం అనుబంధ రైతు సంఘం సిపిఎం పార్టీ ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు మాట్లాడుతూ,భూసార పచ్చి రొట్ట విత్తనా లు గతంలో 1100 నుండి ఈ సంవత్సర ఖరీఫ్ సీజన్లో జీనుగు విత్తనాల ధరలు రెండింతలు పెరిగాయని వెంటనే పేరిగిన ధరలను తగ్గించి రైతులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రకరకాల వరి ధాన్యాలను రైతులకు అంటగట్టడం వలన పంట దిగుబడి తగ్గి రైతులు దివాలా తీస్తున్నారని, అందువలన మేలు రకమైన వరి ధాన్యాన్నిఅమ్మే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నకిలీ విత్తనాలు అరికట్టాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన ఎరువు ధరలను తగ్గించాలని దీనిపై ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. రైతులు పంట పండించాలంటే పెరిగిన పెట్టుబడులకు అనుగుణంగా ధరలు తగ్గించి రైతులను ఆదుకోవాలన్నారు. రైతులు పండించిన వరిపంటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ను వెంటనే చెల్లించాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు నేరుగా బ్యాంకుల ద్వారా రుణాలు చెల్లించాలని లేని యెడల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఆగ్రహాన్ని చవిచూస్తారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో పెరుమాండ్ల బాబు గౌడ్, తోట యాకన్న వాంకుడొతుత్ బాలాజీ గుగులోతు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా

● జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 2:** సోమవారం జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ, ఆయిల్ ఫెడ్ అద్వర్యంలో నేరడ, తట్టుపల్లి, ఆలేరు, వీరాపురం తదితర గ్రామాలలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా నిర్వహించి,ఆయిల్ పామ్ మొక్కలు ప్లాంటేషన్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన అధికారి జీనుగు మరియన్న మాట్లాడుతూ బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు,కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలని , మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు – ప్రత్యామ్నాయ పంటల సాగు చేయాలని, గడప గడపకు ఆయిల్ పామ్ సాగు పెరిగిన పామాయిల్ గెలల ధరలు – ఒక టన్ను పామాయిల్ గెలల ధర రూ. 21,000/– ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయమని నెలనెలా స్థిరమైన ఆదాయం – ఆయిల్ పామ్ తోనే సాధ్యంమని వరి నుండి పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేయాలని ప్రతి రైతుకు విజ్ఞప్తి చేశారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో,ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా,డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలి. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో అభ్యుదయ ఆయిల్ పామ్ రైతులు సత్యపాల్ రెడ్డి,గోపాల్ రెడ్డి, సీతారాం రెడ్డి, సత్యనారాయణ, పలువురు మరియు అధికారులు జినుగు మరియన్న జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి, ఉద్యాన అధికారులు శాంతి ప్రియ, శాంతి ప్రియ దర్శిని, మానస, బిందు సేద్య ఇంజనీర్ డి. రాజ కిశోర్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు నాగరాజు, అఖిల్, పునీత్, బిందు సేద్య జిల్లా ప్రతినిధులు అశోక్, శంకర్, కారంత్, తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# టీబి విముక్తి భారత్ అభియాన్

● క్షయ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులను వాడినట్లయితే పూర్తిగా క్షయ వ్యాధినయమవుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 2:** సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక సబ్ జైలు లో నిర్వహించిన ఇంటెన్సిఫైడ్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్క పౌరుడు స్వచ్ఛంద సంస్థలు, అధికారులు పాటుపడాలని పేర్కొన్నారు. క్షయ లక్షణాలైనా ఆకలి మందగించడం బరువు తగ్గడం సాయంత్రం పూట జ్వరం రావడం చాతిలో నొప్పి రావడం లాంటి లక్షణాలు ఉన్నవారు స్థానిక ఆరోగ్య కేంద్రంలో తేమడ పరీక్ష చేయించుకుని క్షయ వ్యాధి ఉందా లేదా అని నిర్ధారణ చేసుకొని ఒకవేళ క్షయ వ్యాధి ఉన్నట్లయితే ఆరు నెలల పాటు పూర్తిగా మందులను వాడినట్లయితే ఆ వ్యాధిగ్రస్తుడు పూర్తిగా కోలుకుంటారని ఆయన పేర్కొన్నారు.అంతేకాకుండా నిశ్చయ పోషణ యోజన కింద క్షయవ్యాధిగ్రస్తునిగా గుర్తించినట్లయితే వారికి నెలకు ?1000 చొప్పున పోషణ నిమిత్తము అందిస్తున్నామని, దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారం తో న్యూట్రిషన్ కిట్ లను కూడా అందిస్తున్నామని, మందులు కూడా పూర్తిగా ఉచితమని వ్యాధిగ్రస్తులకు వారి ఇంటి వద్దనే మందులను అందజేస్తామని ఆయన తెలిపారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ టీబీ వ్యాధిని ఎలిమినేట్ చేయటంలో భాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ జైలు ఇన్చార్జి సూపర్డెంట్ బిక్షపతి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మౌనిక, డాక్టర్ నర్మదా, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, టీవీ ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, అశోక్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు, సిబ్బందికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం,రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని అన్నారు.ప్రశాంత వాతావరణం,శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవు తుందని అన్నారు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడం లో పోలీస్ శాఖ పాత్ర కీలకమని,దానికనుగుణంగా అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు,కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని కోరారు.అన్ని రంగాల్లోనూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచే విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.పోలీస్ సిబ్బంది అధికారులకు ఎస్పీ చేతుల మీదుగా పోలీస్ పతకాలు అందచేశారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 2:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను, బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించినభారస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు కవిత మాలోత్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న, మర్రి రంగారావు,నాయిని రంజిత్, మహబూబ్ పాషా, జెర్రిపోతుల వెంకన్న గౌడ్,తెల్ల శ్రీనివాస్,ముత్యం వెంకన్న గౌడ్, గోగుల రాజు,పార్టీ ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తొలి అక్షరం/కోరుట్ల జూన్ 2:**జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్ట ణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినో త్సవ వేడుకలు ఘనంగా జరిగా యి. ఈ సందర్భంగా తెలుగు తల్లి చిత్ర పటానికి పూల మాలవేసి, టెం కాయ కొట్టిన అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య నేతృ త్వంలో బోధన మరియు బోధనేత ర సిబ్బంది సమక్షంలో జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సంద ర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం చేసిన అమర వీరులకు ఘనంగా నివాళులర్పిం చారు.అనంతరం "జై తెలంగాణ – జై జై తెలంగాణ"బీ తెలంగాణ అమ ర వీరులకు జోహార్ జోహార్ " అం టూ నినాదాలు చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావడం తో మన రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య అ న్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృ ద్ధికి సహకరించాలని ఆయన పిలు పునిచ్చారు.అనంతరం స్వీట్ల పం పిణీ కార్యక్రమం జరిగింది. ఈ వే డుకల కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తోంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కో–ఆర్డినేటర్ బిల్ల రా జేందర్,కామర్స్ హెచ్ ఓ డి మనో జ్ కుమార్ లతో పాటు లెక్చరర్లు గ ట్టయ్య, అంజయ్య, శ్రీకాంత్, సత్త య్య, బోధనేతర సిబ్బంది లక్ష్మి నా రాయణ, బాబు, శ్రీనివాస్, లక్ష్మి, లింగం తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

- తెలంగాణ ఉద్యమంలో సిపిఐ ది ప్రత్యేక భూమిక...
- సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి..



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 2:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం వీరభవన్ వద్ద ఘనంగా తెలంగాణ 12వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్ అధ్యక్షతన జరిగిన ఆవిర్భావ దినోత్సవ సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సిపిఐ ది ప్రత్యేక భూమిక అన్నారు. నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి దాని స్ఫూర్తితో మలిదశ తెలంగాణ పోరాటంలో ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించిన ఘనత సిపిఐదే అన్నారు. ఈ ప్రాంతంలో బిజిలీ బంద్ రైలు రోకో ఎంపీ ఎమ్మెల్యేల కార్యాలయాల ముట్టడి అనేక మిలిటెంట్ పోరాటాలు పాదయాత్రలు తెలంగాణ ఉద్యమంలో నిర్వహించిన సంగతి మీ అందరికీ తెలిసిందే అని అన్నారు.. ఆంధ్రాలో సిపిఐ పార్టీ నష్టపోయిన కూడా ఢిల్లీ నుంచి గల్లీ దాకా జై తెలంగాణ అన్న నినాదాన్ని ఎత్తుకొని సిపిఐ దశలవారీగా పోరాటాలు నిర్వహించిందన్నారు నాడు తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచ ప్రఖ్యాతి గాంచినది అన్నారు తెలంగాణ రావడంలో సిపిఐ కీలకపాత్ర పోషించింది అని అన్నారు. గత పదిహేనుగా అధికారంలో ఉన్న టిఆర్ఎస్ తెలంగాణను అన్ని విధాలుగా అన్యాయం చేసిందన్నారు అందుకే ప్రజలు తిరగబడి సిపిఐ జెండా పట్టుకొని టిఆర్ఎస్ ను ఓడించారన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల కు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. ఉద్యమకారులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారది రెడ్డి, పెరుగు కుమార్, దేశ పల్లి నవీన్, మామిండ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగ చారి, తండ సందీప్, వెలుగు శ్రావణ్, ఎండి ఫాతిమా, బానోతు లింగ్య నాయక్,ఆబోతు అశోక్, కేదాసు రమేష్, వంకాయలపాటి చిరంజీవి, తోట రాజకుమారి, తదితరులు పాల్గొన్నారు..

# ప్రజాస్వామ్య తెలంగాణ కోసం పోరాడుదాం

- గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 2:** ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించి 12 సంవత్సరాలు అవుతున్న తెలంగాణలో పీడిత శ్రామిక వర్గాలు నిరుద్యోగులు రైతాంగానికి నీళ్లు నిధులు నియామకాలు అంతంత మాత్రమే ఉన్నాయి.. నాడు వలసవాద ఆంధ్ర పాలకుల చేతిలో తెలంగాణ దోపిడీకి గురై ఎన్నో త్యాగాల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది.. అయినా రాష్ట్రంలో దోపిడీ దౌర్జన్యాలు అన్యాయాలు నీళ్లు నిధులు నియామకాలు ఇప్పటికీ ప్రాధాన్యత లేకపోవడం విచారకరం పీడిత శ్రామిక నిరుద్యోగులకు రైతాంగానికి తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం కోసం ప్రజా తెలంగాణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో టీపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మైస శ్రీనివాస్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హలవత్ లింగ నాయక్.సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు. సామ పాపన్న.గుజ్జు దేవేందర్ లాయర్లు మామిడాల సత్యనారాయణ,వాసం ఆనంద్. కొప్పుల రమేష్. చేపూరి గణేష్,టిఆర్ఎస్ జిల్లా నాయకులు నీలేష్ రాయి. మాజీ వార్డ్ కౌన్సిలర్ దాసరి రావిష్.. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు.

# తెలంగాణ ఉద్యమ పోరాట ఫలితమే తెలంగాణ స్వరాష్ట్రం

- విద్యార్థుల దృఢ సంకల్పంతోనే రాష్ట్ర సాధన సాధ్యమైంది
- రాష్ట్ర సాధనలో అమరవీరుల పాత్ర వెలకట్టలేనిది





**తొలి అక్షరం/జిల్లెడ్ చౌదరిగూడ,జూన్ 02:** రంగారెడ్డి జిల్లా జిల్లెడ్ చౌదరిగూడ మండల చింతకుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు. తెలంగాణ ఉద్యమ పోరాట ఫలితం విద్యార్థుల దృఢ సంకల్పంతో తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగుడా మండల చింతకుంట గ్రామపంచాయతీ కార్యాలయం లో అంగన్వాడి మరియు పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను, ఎగరవేసి ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలను అడుగడుగునా అవమాన పరుస్తున్న అప్పటి పాలకులు పట్టించుకోలేని పరిస్థితి ఉండేదని, ఆ పరిస్థితుల నుంచి నేడు ఆత్మగౌరవంతో తెలంగాణ గడ్డపై తలెత్తుకొని నిలిచే విధంగా స్వరాష్ట్రాన్ని సాధించుకొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారులకు ఇవే మ ఘన నివాళులు జోహార్లు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి డి. యాదయ్య, విద్యార్థి సంఘ ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్, అంగన్వాడి టీచర్లు వసంత, అంజలి, పాఠశాల ఉపాధ్యాయులు, రేణుక, స్వాతి, గ్రామ నాయకులు, కుమార్, పాండు, రామ్ చరణ్,బాలు, విశాల్, ప్రకాష్, మరియు పార్టీ నాయకులు ప్రజా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 4వ తేదీన పతంజలి యోగా సెంటర్‌లో చదరంగం క్రీడా పోటీలు

- చదరంగం క్రీడా పోటీలకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాయికల్ శ్రీనివాస్ ఆహ్వానించిన నిర్వాహకుడు వానరసి జగన్



**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 02:** ఈనెల 4వ తేదీన స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ ప్రక్కనగల పతంజలి యోగ సెంటర్ లో బాల బాలికలకు నిర్వహించనున్న చదరంగం క్రీడా పోటీలకు రావాలని క్రీడా పోటీల నిర్వాహకుడు, షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాయికల్ శ్రీనివాస్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆహ్వానం అందుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాయికల్ శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేస్తూ చదరంగం క్రీడల పోటీల నిర్వహణ వలన బాల బాలికలలోని అంతర్గత నైపుణ్యం, వారిలోని మానసిక స్థైర్యం, గెలవాలనే తపన, ఆటలపై అభిమానం, తోటి క్రీడాకారుల పట్ల సాన్నిహిత్య భావన పెరిగి సమాజంలో మంచి పౌరులుగా ఎదుగుతారని, మేధాశక్తి పెరుగుతుందని క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఉంటుందని అన్నారు.

# పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 02:** షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలోని ఆయా మండలాల్లో నెలకొన్న పలు సమస్యలు, పెండింగ్ పనులు, చేపట్టాల్సిన ప్రతిపాదిత అభివృద్ధి పనులపై నేడు రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ సమీక్ష సమావేశం నిర్వహించారు.షాద్ నగర్ నియోజక వర్గంలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సౌకర్యార్థం ప్రథమ ప్రాధాన్యతగా పనులు చేపట్టాలని, కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. టెండర్లు పూర్తయిన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు.మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, షాద్ నగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీరామ్ రాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 14న జాతీయ లోక్ అదాలత్

- జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్న మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్
- జాతీయ లోక్ అదాలత్‌కు పోలీసులు సహకరించాలి: న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా అదనపు జడ్జి పి. ఆంజనేయులు



**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 02:** రాజీమార్గమే రాజమార్గము అనే నానుడితో కక్షిదారులకు సరైన న్యాయం జరగాలనే ఉద్దేశంతో, ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగకుండా, కక్షిదారుల రాజీతో కోర్టు కేసులను సత్వరంగా పరిష్కరించడమే జాతీయ లోక్ అదాలత్ యొక్క ముఖ్య ఉద్దేశం. జూన్ 14వ తేదీన షాద్నగర్ కోర్టు కాంప్లెక్స్ లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు, అందుకు సహకరించాల్సిందిగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, అదనపు జిల్లా జడ్జి పి. ఆంజనేయులు, సీనియర్ సివిల్ జడ్జ్ స్వాతి రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కొత్తరవిలతో కలిసి నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, అదనపు జిల్లా జడ్జి పి. ఆంజనేయులు పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో షాద్ నగర్ పట్టణ సీఐ పి విజయ్ కుమార్, ఎస్సై శ్రీకాంత్ గౌడ్, కేశంపేట మండల సిఐ నరహరి, నందిగామ ఎస్ఐ పి ప్రసాద్, కొత్తూరు ఎస్ఐ వెంకటేష్, చౌదరి గూడెం ఎస్సై విజయ్, కొందుర్గు సిఐ రవీందర్ నాయక్, ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ లతోపాటు ఆయా పోలీస్ స్టేషన్ల కోర్టు పోలీసు సిబ్బంది మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ రాకేష్ కుటుంబాన్ని పరామర్శించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 02:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన రాజ్ న్యూస్ ఛానల్ రిపోర్టర్ రాకేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్. ఈ సందర్భంగా పట్టణంలోని నెహ్రూ కాలనీలో నివాసం ఉంటున్న ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ రాకేష్ స్వగృహానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, జర్నలిస్ట్ కేపీ, టిడబ్ల్యుజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరేష్, కాంగ్రెస్ పట్టణ నాయకులు చెంది తిరుపతిరెడ్డి తదితరులతో కలిసి రాకేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల రాకేష్ తండ్రి సాయిరాజ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్ ను ఓదార్చారు. చావు పుట్టుకలు సహజమని పేర్కొన్నారు. పెద్దలు చూపిన మార్గంలో నడుస్తూ ధైర్యంగా కుటుంబానికి అండగా నిలవాలని రాకేష్ కు సూచించారు. ఈ సందర్భంగా సాయి రాజ్ చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.



# అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన ఎమ్మెల్యేలు

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్, ప్రభుత్వ విప్ డా రామచంద్రనాయక్ , జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# కేశంపేట్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

- తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేద్దాం: కేశంపేట్ మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



**తొలి అక్షరం/కేశంపేట,జూన్ 02:** రంగారెడ్డి జిల్లా కేశంపేటలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఎంపీడీవో మరియు ఎంఆర్ఓ ఆఫీస్ నందు స్థానిక ఎమ్మార్వో మరియు ఇంచార్జ్ ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి ఈ కార్యక్రమంలో కేశంపేట మండలం నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఎస్‌కె విల్లాస్ నూతన అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

- కాలనీ అభివృద్ధికు నా శాయశక్తుల కృషి చేస్తా
- సిఎస్‌కే విల్లాస్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ నూతన అధ్యక్షులు అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 02:** గత రెండు వరాల నుండి ఉత్కంట రేపుతున్న షాద్ నగర్ లోని సి ఎస్ కె విల్లాస్ నూతన కార్యవర్గం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఈ రోజు అట్టహాసంగా జరిగింది. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి పాల్గొని నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ అధ్యక్షునిగా అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జెనరల్ సెక్రటరీ గా సోమశేఖర్, కోశాధికారి గా సాధత్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోస్తవానికి మాజీ కౌన్సెలర్ శ్రావణి, యూసుఫ్ భామస్, అబ్దుల్ రబ్ జామి,జమ్మడ్ ఖాన్, మాజీ సి ఎస్ కె విల్లాస్ అధ్యక్షురాలు ముంతాజ్ బేగం, శివరాం, హీరా గ్రూప్ సభ్యులు, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు

# నేటి నుండి భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులు

- మండల తహసీల్దార్ దండు శ్రీనివాస్

**తొలి అక్షరం/మహాముత్తారం, జూన్ 2:** మహాముత్తారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో తేదీ :03.06.2025 రోజు నుండి 17.06.2025 వరకు అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని భూ సమస్యలపై రెవెన్యూ సరస్సులు నిర్వహించబడుతుందని మహా ముత్తారం మండల తహసిల్దార్ ప్రజలకు తెలియజేయడమైనది. మండల ప్రజలందరూ ఈ రెవెన్యూ సదస్సులో పాల్గొని వారికున్న భూ సమస్యలను, పరిష్కరించుకోవాలని వారు కోరారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలందరూ సద్వినియోగపర్చుకోవాలని వారు కోరారు.

# ఉద్యోగులు సంస్థ పురోభివృద్ధికి తోడ్పాటును అందించాలి

## -సెట్విన్ ఛైర్మన్ ఎస్.గిరిధర్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్2:** సెట్విన్ లో పని చేస్తున్న ఉద్యోగులు సంస్థ పురోభివృద్ధికి పాటుపడుతూ ముందుకు సాగాలని సెట్విన్ ఛైర్మన్ ఎస్.గిరిధర్ రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తమ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 30 శిక్షణ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని త్వరలోనే జడ్చర్ల తదితర కేంద్రాలను ప్రారంభించబోతున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె. వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్ సౌజన్యంతో సెట్విన్ లో ఫ్యాషన్ డిజైనింగ్ లో శిక్షణ పొందిన దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 30 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయడంతో పాటు సెట్విన్ లో పని చేస్తున్న ఉద్యోగుల పిల్లలు ఎవరైతే ఎస్ఎస్సి, ఇంటర్ పరీక్షలలో మంచి మార్కులు సాధించిన వారికి రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్ నిర్వాహకులు ఒక్కరికి బహుమతీగా 5వేల రూపాయల నగదు అందించారు. ఈ కార్యక్రమంలో 2024-2025 సంవత్సరానికి గాను సెట్విన్ శిక్షణ కేంద్రాల్లో లక్ష్యానికి మించి ఎక్కువ మందికి శిక్షణ అందించిన కేంద్రాల కోఆర్డినేటర్లను సత్కరించారు. దీనితో పాటు అన్నీ హంగులతో రూపుదిద్దుకున్న సెట్విన్ ఆన్లైన్ పోర్టల్ ను సెట్విన్ ఛైర్మన్ ఎస్. గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్ అధ్యక్షుడు జస్విన్ ధర్ బిర్గీ, డైరెక్టర్(ఒకేషనల్ సర్వీసేస్) అర్చన జాజు, కార్యదర్శి సిమ్రాన్ మైని, రోటరీ క్లబ్ డిప్యూటీ గవర్నర్ శైలేష్ గుమ్మిడిల్లి శైలేష్, సెట్విన్ అకౌంట్ ఆఫీసర్ సురేష్ బాబు, సూపర్టెండెంట్ రాధ కృష్ణ, ట్రైనింగ్ ఇంచార్జ్ ఏం. నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకుపచ్చని భారత వానిని నిర్మిద్దాం

## - రిచ్ మాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ ఎండి పిలుపు




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్2:** తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని రిచ్ మాక్స గోల్డ్ లోన్ కంపెనీ ఎండి అడ్వకేట్ జార్జ్ జాన్ వాలెత్ గ్రీన్ ఆలోచన మేరకురాష్ట్ర వ్యాప్తంగా తమ సమస్యలు పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి కనీసం ఆరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు భవిష్యత్తు తరాల మనుగడ కోసం జీవజాతి సంరక్షణ కోసం తమ సమస్య గత మూడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న అన్నారు. ప్రధానంగా నాలుగు లక్షలతో రిచ్ మ్యాక్స్ గోల్డ్ లోన్ కంపెనీ సమాజంలోని అసమానతలు మీద పనిచేస్తుందన్నారు అందులో మొదటిది తమ సమస్త ఉద్యోగులు కష్టమర్ దేవుళ్ళను పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం చేస్తూ ప్రతి సంవత్సరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తు ముఖ్యంగా యువతను చెడు మార్గాల నుంచి సన్మార్గంలో నడిపిస్తూ దేశ్ అభివృద్ధిలో యువతే కీలకమైన పాత్ర పోషిస్తుంది కాబట్టి తమ సంస్థలో ఉన్న ప్రతి ఉద్యోగి కూడా డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సే నోటు డ్రగ్స్ క్యాంపియన్ పెద్ద మొత్తంలో నిర్వహిస్తున్నది పాఠశాల విద్యార్థులు మొదలుకొని కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తు విద్యార్థిని విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడానికి విద్యా జ్యోతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది విద్యార్థిని విద్యార్థులను క్రీడారంగంలో ప్రోత్సహిస్తూ క్రీడ రంగం కొరకు క్రీడా వేదిక ఏర్పాటు చేయడం జరిగింది మహిళలకు ఆత్మగౌరవంతో బతికే విధంగా ఉద్యోగ కల్పనలు చేస్తుంది ఎండి కేవలం తను తన కుటుంబం కొరకు ఆలోచించకుండా సమాజమే తన కుటుంబం గా భావిస్తూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం జరిగినప్పుడే అభివృద్ధి చెందిన దేశం సాధ్యమవుతుందని నమ్మి చేసి చూపిస్తున్నారు అందులో భాగంగా ప్రతి వ్యక్తిని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి ఆరు మొక్కలు నాటి దేశవ్యాప్తంగా 25 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5వ తారీఖున పురస్కరించుకొని ఇప్పటికే కేరళ, తమిళనాడు, ఒరిస్సా, తెలంగాణ రాష్ట్రాలలో తమ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి 1200 మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు సికింద్రాబాద్ లోని ప్రధాన కార్యాలయం ఎదుట పార్కులో ఉద్యోగులు మంగళవారం మొక్కలు నాటారు. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జోసఫ్, విజిలెన్స్ ఆఫీసర్ ఆరిఫ్, సీనియర్ ఆర్ఎం ఉపేందర్, పీఆర్వో సిహెచ్ భద్ర సీనియర్ క్లస్టర్ మేనేజర్ తిరుపతి ఏరియా మేనేజర్ మహేందర్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన బ్రాంచి మేనేజర్లు రీజనల్ కార్యాలయం చెందిన స్టాఫ్ పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# కళ్ల ముందే నీళ్లు దోచుకుపోయే ప్రయత్నం చేస్తుండ్లు...

- కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచింది
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంకనే దయనీయ పరస్థితులు
- కాంగ్రెస్ నీతిని గడపగడపకు చెప్పాల్సిన బాధ్యత మనదే
- పెద్దపల్లి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్




**తొలి అక్షరం/పెద్దపల్లి:** నీళ్లు నిధులు నియామకాల పేరుతో ఆనాడు ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఈనాడు మన కళ్ల ముందు నుంచే నీళ్లు దోచుకుపోయే ప్రయత్నాలు చేస్తున్నారని పెద్దపల్లి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి ఆయన జాతీయ జెండా ను మరియు భీఆర్ఎస్ పార్టీ పతకాన్ని ఆవిష్కరణ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాడు ఆంద్రా సీఎం చంద్రబాబు నాయకుడు తెలంగాణ ప్రాంతంలోని నీళ్లను తరలించుకుపోయే ప్రయత్నాలు చేస్తున్నా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏమీ మాట్లాడకుండా మన హక్కులను కాలరాస్తూ మన అవసరాలను పక్క రాష్ట్రానికి ఇవ్వడం దుర్మార్గమని, దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు. తెలంగాణ అంటేనే బీఆర్ఎస్ పార్టీ అని, తెలంగాణ ఆవిర్భావం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమైందనే విషయం యావత్తు ప్రపంచానికి తెలుసునని అన్నారు. ఆనాడు పదేళ్ల కాలంలో సీఎంగా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపడంతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదర్శంగా నిలిపారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చేతుల్లోకి వెళ్లిన తర్వాత దయనీయ పరిస్థితులు నెలకొన్నాయని, తెలంగాణాలోని తెలంగాణ నాయకులపై ధర్నాలు, రాస్తారోకోలు చేయడంతో పాటు హక్కులు పరిరక్షించాలని, ఆకలి తీర్చాలని ఉద్యమాలు చేయడం బాధాకరమన్నారు. పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందలేదని దుష్ప్రచారం చేస్తున్నారని, ముఖ్యంగా మిషన్ భగీరథ పథకం పెయిల్ అయిందని అంటున్నారని కానీ తాను ఇటీవల చత్తీస్‌ఘడ్ సరిహద్దులోని బూర్గుగూడెం వెళ్లితే అక్కడ మిషన్ భగీరథ నీళ్లు తప్ప వేరే నీళ్లు లేవని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకులు కళు న్న కబోదులని అందుకే అంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాలను ఎండగట్టాలని, గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ నీతి చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్ పార్టీశ్రేణులపై ఉందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. **మోసోయినమని ప్రజలు గ్రహించిండ్లు...దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే...** కాంగ్రెస్ మోసపూరిత మాటలతో మోసపోయామని తెలంగాణ ప్రజలు గ్రహించిండ్లని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 14ఏండ్ల కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ అని ఆయన గుర్తు చేశారు. తెలంగాన తెచ్చుడో కేసీఆర్ సచ్చుడో అంటూ చేసిన ఆమరణ దీక్షతోనే తెలంగాణ వచ్చిందన్నారు. రాష్ట్ర సాధకుడిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదేండ్లు పాలన చేసిన కేసీఆర్ రాష్ట్రాన్నిదేశంలోనే అగ్రగామిగా నిలిపారని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని గొప్పగా తీర్చిదిద్దారని అన్నారు. అయితే కాంగ్రెస్ ప్రజలను తప్పుదారి పట్టించి తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసం అధికారంలోకి వచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై వ్యతిరేకిస్తున్న ప్రజలు మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఆలోచనకు వచ్చారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సైతం ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, కేసీఆర్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో సంక్షేమ పథకాల అమలును వివరించాలని, అలాగే కాంగ్రెస్ పాలనతో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో వివరించాలని ఆయన పిలుపుపిచ్చారు.



# బయ్యారం మండలంలో రెవిన్యూ సదస్సుల షెడ్యూల్

## - తాహశీల్దార్ నాగరాజు

**తొలి అక్షరం/బయ్యారం, జూన్ 2:** భూభారతి పై రాష్ట్ర రైతుల కోసం కొత్త చట్టాన్ని అమలు పరిచేందుకు మండలంలో నేటి నుండి 13 వరకు రెవిన్యూ సదస్సులు 17 రెవిన్యూ గ్రామాల పరిధిలలో నిర్వహించడం జరుగుతుందని మండల తాహశీల్దార్ నాగరాజు తెలిపారు. 3వ తేదిన మండలంలోని గురిమెళ్ళ,వెంకటాపురం రెవెన్యూ గ్రామాలలో ప్రారంభమవు తుందని తెలిపారు, 4న,(గౌరారం, కొమరారం) 5న,(మెట్ల తిమ్మాపురం,కంబాల పల్లి). 6న(రామచంద్రపురం, లింగగిరి). 9న(జగత్రావు పేట, కొత్తపేట). 10న,) గంధంపల్లి, ఉప్పలపాడు). 11న,(ఇర్సులాపురం సింగారం). 12, 13న, బయ్యారం, ధర్మాపురం, కాచనపల్లి పరిధిలో ఉదయం 9 గంటల నుండీ 4 గంటల వరకు సమావేశాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల రైతులు ఉపయోగించు కోవాలని పిలుపునిచ్చారు .

# ఆదర్శ కళాశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

## - ప్రిన్సిపాల్ మేకల రమేష్



**తొలి అక్షరం/చిట్యాల, జూన్ 2:** చిట్యాల మండల కేంద్రం లో ఆదర్శ పాఠశాల,కళాశాలలో (మోడల్ స్కూల్) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు తెలంగాణ వేడుకలను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మేకల రమేష్ మాట్లాడుతూ ఎన్నో ప్రాణ త్యాగాలను అర్పించి పోరాట పటిమతో వెనుకంజు వేయకుండా తెలంగాణ పోరాట యుద్ధ రంగంలో ప్రాణాలను లెక్కచేయకుండా రాష్ట్రం కోసం ఎందరో ఎందరెందరు వీరులు ప్రాణ త్యాగాలు చేశారు దాని పుణ్య ఫలితమే ఈరోజు మనకు సిద్ధించిన తెలంగాణ ఏ ఒక్కరి వలన మనకు రాలేదని ప్రొఫెసర్ జయశంకర్ సార్ వంటి మేధావులు ఎందరెందరో తమ జ్ఞాన బోధనను ప్రజల్లో చొప్పించి చైతన్యం కలిగించిందన్నారు అనంతరం జెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేశారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శివ పాఠశాల కళాశాల చైర్మన్ పుల్ల మౌనిక ఎండి షబిరుద్దీన్ ఆరేపల్లి రామస్వామి భాస్కర్ మొరే సాగర్ అశోక్ హాస్టల్ కేర్ టెకర్ రాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# చిట్యాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**తొలి అక్షరం/చిట్యాల, జూన్ 2:** చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. చిట్యాల మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి జాతీయ జెండా ఎగురవేసి అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ మన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారుగతంలో టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ ,ఎస్టీ బీసీల అందర్నీ ఎలాంటి సంక్షేమ పథకాల అందించక అనేక ఇబ్బందులకు గురిచేస్తూ తమ స్వలాభం కోసం కమిషన్ల కోసం రాష్ట్రాన్ని దోపిడీ చేసిన కేసీఆర్ పాలనను అంతం చేసి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారు అదే తీరుగా ప్రజాసంక్షేమ పథకాల అమలు అందరికీ అందిస్తున్నారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య ,కామిడి రత్నాకర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు తడక కుమార్ నాయకులు పాలెపు రాంబాబు , ఏరుకొండ గణపతి ,చిలుముల రాజమౌళి , తదితరులు పాల్గొన్నారు

